నేను - నా పాఠశాల

1970 జూన్ నెలలో నేను శ్రీ వేణు గోపాల స్వామి ఓరియంటల్ ఉన్నత పాఠశాల, 6 తరగతి నందు ప్రవేశించటమైనైది. నేను పాఠశాల చేరిన సమయములో ప్రధాన ఉపాధ్యులుగా క్రి. శే. సుబ్రహ్మణ్యం పిళ్ళై గారు ఉన్నారు.

ఓం శ్రీ గురుభ్యోనమః
నా గురువులుగా శ్రీ సారంగపాణి గారు (తెలుగు), శ్రీ వి వెంకటేశ్వర్లు గారు (ఆంగ్లం, సోషల్), క్రి. శే. బి నరసింహ రావు గారు (గణితం, సామాన్య శాస్త్రం), క్రి. శే. జి సుబ్బా రావు గారు (హిందీ), క్రి. శే. శ్రీనివాసన్ గారు & తాతాచర్యులు (సంస్కృతి), క్రి. శే. ఎం సుబ్బా రావు గారు (డ్రిల్ల్ మాస్టర్), ఈ గురువులు తో ఈ పాఠశాలలో నా విద్యాభ్యాసం మొదలైనది అలానే ఆఫీస్ నందు వి శేషయ్య గారు, క్రి. శే. చాంద్ బాషా గారు ఇంకా క్రి. శే. శ్రీమతి చందాబి గారు పనిచేయుదురు.

నేను ఎనిమిదో తరగతి నందు ప్రవేశించిన తరువాత శ్రీమతి ఎం. సూర్యకుమారి గారు( ఆంగ్లం, జూలజీ ), శ్రీ టీ గురువ్య గారు (గణితం), శ్రీ పి వి రామ రావు గారు (భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం) అలానే శ్రీనివాసన్ గారు, రుక్మందర్ రావు గారు ( సంకృతం), మాకు గురువులు గా వుండి విద్యాభ్యాసం చేసేవారు, అలానే పాఠశాలలో ఉపాధ్యాయులు అందరూ శ్రద్ధగా పాఠాలు విద్యార్థులు అందరకీ అర్థమైనరీతిలో బోధించే వాళ్ళు, వ్రాయించే వాళ్ళు, అలానే వ్యాయమ ఉపాధ్యాయులు అందరి విద్యార్థులతో ఆటలు ఆడించేవారు, అలానే ప్రతి నెల ఒక రోజు అన్ని తరగతుల విద్యార్థుల చే చర్చ వేదిక నిర్వహించేవారు. ఈ చేర్చవేదిక లో విధ్యార్థుల తో పాటు ఉపాధ్యాయులు తోడుగా ఉండేవాళ్ళు. నేను నా తరగతి సహా విద్యార్థులందరికి 1975 ఏప్రిల్ మాసం ఒంగోలు మునిసిపల్ హై స్కూల్ నందు పదో తరగతి పరీక్షలు వ్రాయటం జరిగినది. ఆ పరీక్షలలో నేను ఉత్తీర్ణుడు అవడం జరిగినది అలా మన పాఠశాల లో నా చదువు పూర్తయినది. నాకు విద్య నేర్పిన గురువులందరికీ నమః సుమంజలి.

జూన్ 1975 నుంచి జూన్ 1980 వరకు నేను మా స్వగ్రామం చేకురపాడు నందు ఇంటి వద్దనే వుండి వ్యవసాయం చేయడం జరిగినది.

ఇంకా మా కుటుంబ నేపథ్యం గురించి కూడా చెప్పుచున్నాను, మా తండ్రి క్రి. శే. శిరిగిరి బైరాగి గారు, మా తల్లి క్రి. శే. శ్రీ హరెమ్మ గారు, మా తండ్రి గారు మన పాఠశాలకు వ్యవస్థాపక సభ్యులుగా ఉండేవాళ్ళు అలాగే కొంతకాలం కరస్పాండెంట్గా పని చేసి ఉన్నారు. మా తల్లదండ్రులు ఇద్దరు పాఠశాల విద్యనందు ప్రవేశం కలదు. వారి ఇద్దరికీ చదవటం వ్రాయటం వచ్చు, అలాగే తెలుగు లిపి లో ఉన్న సంస్కృతం కూడా చదవటం వ్రాయటం చేయుదురు.
మా తండ్రిగారు సామాన్యమైన సన్నకారు రైతు, మా తల్లి గారు గృహిణి. మా తల్లదండ్రులకు మేము తొమ్మిది మంది సంతానం, ముగ్గురు అక్కలు, ఆరుగురు అన్నతమ్ములం. మా అన్నాతమ్ములం, అక్కాచెల్లెళ్ళు అందరం పాఠాశాల వరకు చదివారు. ఇందులో ఏడుగురు ఎస్. ఎస్. సి పూర్తిచేశారు, ముగ్గురు అన్నయ్యలు కళాశాల విద్యా కూడా పూర్తి చేశారు. నేను వ్యవసాయం చేయుచునప్పుడు, నాకు ప్రమాదం జరిగి కాలుకి దెబ్బ తగిలింది, ఇది 1980 జూన్ మాసం లో జరిగినది. ప్రమాదం జరిగిన తరువాత మా అన్నగారైన క్రి. శే. శిరిగిరి రాధ కృష్ణ మూర్తి (ఏ.ఈ.ఈ) గారు అప్పుడు హైదరాబాద్ లో నీటి పారుదల శాఖ లో ఉద్యోగం చేసేవారు. నన్ను తనతో పాటు హైదరాబాద్ తీసుకువెళ్ళి అక్కడ ఐ. టీ. ఐ. లో చేర్పించారు. ఇది ఎందుకు చెప్పవలసింది అంటే నేను హైదరాబాద్ నుంచి 1981 మన గ్రామం చేకురపాడు వచ్చినప్పుడు మన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ. టీ. గురువయ్యా గారు మరియు శ్రీ వి. శేషయ్య గారు మన పాఠశాల గుర్తింపు గురించి చెప్పి హైదరాబాద్ లో ఉన్న పాఠశాల విద్య సంచలకుల దగ్గర మన పాఠశాల గుర్తింపు పని మీద వెళ్ళే వాడిని, ఆ కార్యాలయం లో ప్రముఖ విద్యా వేతలను కలుసుకోవడం జరిగినది. వీరిలో ముఖ్యముగా క్రి. శే. వెంకట్ రెడ్డి గారు సంచాలకులు (డి. ఎస్.యి) కడప జిల్లా వాసి, క్రి. శే. వెంకా రెడ్డి గారు సంచాలకులు స్వగ్రామం కొండెడు, ప్రకాశం జిల్లా, అలానే కుమారి కే. సుజాత రావు గారు ఐ. ఏ.ఎస్, శ్రీమతి నైటింగేల్ గారు (ఉప సంచాలకులు), అహ్మద్ కుద్బుద్దిన్ (ఉప సంచాలకులు), శ్రీ చంగాయ్య గారు (ఉప సంచాలకులు) వీరందరినీ మన పాఠశాల విషయంలో కలవడం జరిగినది.
వీరిలో ముఖ్యంగా చెప్పవలసిన వారు క్రి. శే. వెంకట్ రెడ్డి గారు, వీరు మా మేనమామ గారు క్రి. శే. వడెళ్ళ కృష్ణ మూర్తి గారికి ఆత్మీయ సన్నిహితులు. కృష్ణ మూర్తి గారు కేంద్ర ఆదాయపు శాఖ లో ఉన్నత ఆధికారిగా పని చేశారు. క్రి. శే. వెంకా రెడ్డి గారు, క్రి. శే. వడెళ్ళ కృష్ణ మూర్తి గారు వీరి ఇద్దరు ఆరో తరగతి, ఒంగోలు నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం వరకు ఇద్దరు సహా విద్యార్థులు. వెంకా రెడ్డి గారికి మన పాఠశాల అంటే ఒక ప్రత్యేకమైన అభిమానం ఉండేది. పని మీద తన దగ్గరికి వెళ్ళినపుడు మన పాఠశాల వ్యవస్థాపక అధ్యకుడు క్రి. శే. శిరిగిరి పెర్రయ గారి గురించి

ప్రస్తావించేవారు. 1986-1987 చంగయ్య గారు ఉప సంచాలకులుగా వచ్చిన తరువాత మన పాఠశాల విషయం లో ఎం వున్న గానీ వారే పరిష్కరించేవారు.

నేను కేంద్ర ప్రభుత్వం అణు ఇంధన సంస్థలో పని చేసి, పదవి విరమణ చేసిన తరువాత హైదరాబాద్ లోని రాంపల్లి అనే ఏరియా లో నివాసం ఉంటు విశ్రాంతి జీవితం గడుపుతున్నాను.

ఇట్లు
భవదీయులు

శిరిగిరి విశ్వనాధం
ఎస్.ఎస్.సి 1975 బ్యాచ్
ఎస్.వి.ఎస్. హై స్కూల్, చెకురపాడు